



# ప్రియదీపం

రచన:
అగస్టీన్ కె.

ఊరంతా చిమ్మచీకటి. చీకురాళ్ళ గింకా రాలు, నిద్రమత్తులో ఉన్న మానవులు చేసే శబ్దంతప్ప మరే ఇతరశబ్దం లేదు కాని, రెండు చిరునవ్వుల మువ్వలధ్వనితో 'సత్యం' ఇంటిముందు ఆగింది ఆమె. ఒక దీపబుడ్డి చేత్తో పట్టుకొని బయట ఉన్న ఒక మధ్య వయస్సు స్త్రీ ఆమెను లోనకు తీసుకువెళ్లింది.

నిద్రమత్తులో ఉన్న సత్యాన్ని చేయితట్టి "ఏమయ్యోయ్! .... ఉ....లెగు.... వచ్చింది. సుక్క" అంది. సుబ్బిచెప్పిన ఆ మూడు ముక్కలు గాలిలో ఎగిరి ఆ దీపం ఇస్తున్న కాంతిని దూరంచేశాయి.

చీకటిలో బద్ధకంగా ఒళ్లు విరుచుకొంటూ "ఏం?....వచ్చిందా అది?....సుబ్బీ-నిన్నే నే." అంటూ పండుకున్న మంచాన్ని కిఱ్ఱుమని పించాడు సత్యం.

ఆ మొండుమనిషి మాటల గోలకి ఎవ రన్నా వస్తారేమో? అన్న భయంతో గడబిడ చేస్తున్న గుండెను నిమ్మాలించుకొంటూ భర్త దగ్గిరిగా చేరి చెవిలో ఏదో ఊదింది. అంతే గంతేసి లేచాడు.

"ఊహూ. అది సరేలే .... నీ వాగదిలోకి పో ... ఇదిగో మాటా....అరుగుమీద పండు కొని అటూ, ఇటూ చూడు....ఊ, ఊ బయ టకు పో."

గోడనానుకుని ఉన్న 'రామిని' చెయ్యి పట్టుకుని ధగ్గరకు లాక్కున్నాడు. కావాలని తెచ్చుకున్న గొడవికి ఒప్పుకుంది రామి. వాళ్ల పనిలో వాళ్లున్నారు. ఇక సుబ్బి అరుగుమీద అటూ ఇటూ దొర్లుతూ మరుగుచేస్తోంది ఆమె పెళ్ళినాటి మొదటిరాత్రి, శోభనం గది మరిం కెన్నో? గాని అవి ఆ సమయంలో ఆనందానికి వ్యతిరేకబాధను ఇస్తున్నాయి. గాని విధి ఆమెకు అలోటు ఇచ్చింది. ఎవరో తను పొంద వలసినదాన్ని లాక్కున్నారని బెంగపడు తుంది. అందులోనూ ఈమె సహకారం ఉంది. ఆమె చేసేదేముంది. తనభర్త ఇష్టాన్ని కోరి మేలుచేయా లనుకొంటుంది. కాని అది ఆమెకు గుది బండని గ్రహించలేదు. భర్త చెప్పిన పనికో లేక ఆమె మాటకోగాని ఆమెకు ఆ రాత్రి నిద్రలేదు. రామి చీకటి పోకముందే కొంప మూలనున్న గుడిస చేరింది.

ఆ పల్లెలో ఆదొక కొంప. సత్యం, సుబ్బి భార్యాభర్తలు. సత్యం తాను తలపెట్టినదానికి అడ్డులేకుండటమే అతని మతం. తమ చేత నయిన పనిచేసి ప్రతిరోజు కూలిడబ్బులు ఇంట్లో చేరేసి కూటికి లోటురానివ్వడు. ఆ పల్లెలో అతనిదే మంచి పేరు. చిన్నచిన్న గోలల్లోనయినా, పెద్దపెద్ద గొడవల్లోనయినా న్యాయాన్ని వెలిబుచ్చే సత్యాన్నే న్యాయాధి పతిగా ఎన్నుకుంటారు. ధానికి కారణం తన తండ్రి అనంతరం అతను ఆ పల్లెకు మేస్త్రీ. పల్లె పరిపాలనలో మేస్త్రియో గొప్ప తీర్పు తీరుస్తాడనే నమ్మిక. ప్రస్తుతం సత్యం ఆ స్థానంలో ఉన్నాడు.

అటువంటి భర్తచెప్పినపనికి కాదనలేని భార్య సుబ్బి. తన భర్తనేకోరి అతని ప్రేమను పొందిన రామిని, సత్యం దరిచేర్చక వీలులేక పోయింది. ఇదంతా సుబ్బి ఇష్టాన్నునుసరించే ఆరు మాసాలుపాటు సాగుతోంది.

రామి భర్త ఓ విటకారంగల వెటకారం మనిషి. అమ్మా అని అణా అడగలేదు. బాబూ అని బేడతేలేడు. కాని కొబ్బరికాయ అంటే కాశీపోయేరకం ఉత్తచేతుల్తో. ఆ వూళ్ళో కూలి, నాలి చేసుకొని జీవించడం ఇష్టంలేదు అతనికి. ఆ వూరికి ఇరవైమైళ్ల దూరంలో ఏదో పట్టణంలో కుదిరాడు. ఆది వారం పోతే సోమవారం సాయంకాలమే గాని ఈ మధ్య రోజుల్లో మనిషి కనపడడు. పిల్లలు లేరు పెళ్ళానికి గ్రాసంపోసేపోతాడు. ఏనా డైనా తన భార్యకి ఆనందం చేకూర్చాడా అంటే అది వఠి సున్న అన్నమాట అందుకే ఆమెలో ఉన్న ప్రబలవాంఛ తీర్చుకోవటానికి సత్యం కాళ్ళు పట్టుకుంది. సుబ్బికి తనపై కోపమో, తాపమో, ఏమోకూడ తెలీదు. అటు వంటిది ఆమె కామవాంఛ.

ఈ వివాదం మనసులో మరిగి కరిగి ఆవిరై పోయిందేగాని జడివాన రాలేదూ, వచ్చి పోనూ లేదు. కాని వచ్చింది.

రామి రామరామా భర్తకు దూరం అవు తుంది. సత్యంవల్ల పొందే ఆనందం, తృప్తి భర్తవల్ల కలగకపోవటమే దానికి కారణం. ఆమెలో కలిగిన రసక్రీడా రహస్యం ఆగలేదు. ఆమెలో ఉన్న కామవాంఛా తంత్రులు తెగి పోయాయి ఆమెను ఆపేశక్యం మరెవ్వరికీ లేదు. ఆ కొంపలో మరెవ్వరూ ఆమెకు అడ్డు రాలేరు. రాలేదు. సత్యంనుండి దూరంకాననే స్థిరనిశ్చయం ఏర్పడింది. బహిరంగంగా సత్యాన్ని ఏలుకోమంది. అంతే.

ఇక ఆపల్లెలో ఎక్కడచూసినా గునగనలు, వినవినలు, "ఇంకేముంది మేస్త్రీగారి గుట్టు బయటపడింది." "రకరకాల మనుష్యు లమ్మా, పైకి బాగా కనిపించి లోన గోతులు తీస్తారు" ఆ. అదంతా సుబ్బిచేసిందేలేద్దూ. 'ఆ! సుబ్బే ఈ కథ నడిపించిందన్నమాట! అందుకే తవ్వుకున్న గోతిలో పడ్డాది' ఈ విధంగా ఊరంతా అనేకరీతులా అనుకున్నారు. ముఖ్యంగా మేస్త్రీ అయిన సత్యాన్ని అనేక విధాలా నిందించారు. ఏంచేస్తాడు....?

సత్యం 'రామి' వల్ల పొందిన సుఖంవల్లో, తానుచేసిన పనికో, ఆ పూరికి మేస్త్రీననో లేక భార్యకూ తెలిసినవిషయమనో ఒప్పుకున్నాడు రామిని రెండోభార్యగా స్వీకరించటానికి.

అంత సులువుగా పుస్తినట్టిన భర్త, అగ్ని సాక్షిగా పెళ్ళాడిన భర్త, తనని అప్పటివరకూ భంతచాకిరీచేసి తిండిపెట్టిన భర్తతో "నీకూ నాకూ సంబంధంలేదు. నేను సత్యంతో కాపరం చేస్తాను." అని చెపితే హృదయం గల, ఆత్మ అభిమానంగల ఆ మానవుడు సమాజానికి ఏం సమాధానం చెపుతాడు? అనే ప్రశ్న రానీయడం తప్పు ఆనాడు అంత వరకూ "రాముా" అని పిలవబడిన రాముా తన భార్యపిలుపుకు దూరమవుతున్నానని బాధపడుతాడా లేక ఇటువంటి కుటుంబం ఆ మాట రాకూడదంటాడా?

సుబ్బి ఎన్నడూ తనసత్యం తనకు అంత అవమానం, అన్యాయం చేస్తాడని ఊహించ లేదు. తలంచని కార్యానికి తలవంపుల పాలయింది భర్త కాళ్ళావేళ్ళా పడ ప్రాధేయ పడింది. తాను తీసుకున్న గోతిలో తానే దిగ జారిపోతూంది. అయినా సత్యం మూర్ఖుడు కాం లేదు.

రామి భర్త రానే వచ్చాడు, తన భార్య రామి చేసిన ఘోరకృత్యం చెవిని పడింది. విచారంతో, సిగ్గుతో తల కిందికి వాల్చేసాడు, తాను వంటరిని అని విలపించాడు. తాను చేసిన తప్పు గుర్తించలేని స్థితి ఇది. మానాభి మానాలు మరిచాడు. సత్యం కాళ్ళమీద పడ్డాడు.

"సత్యం. నా భార్యను నాకివ్వు - నేను నీకు ఏం అన్యాయం చేసాను" కళ్ళమ్మట నీరు కారుస్తూ, బిక్కముఖంతో దీనంగా, వేదనతో జాలిగా ప్రాధేయపడుతూ ఇల్లాలితో చల్లదనాన్ని దూరం చేసుకోననే వాంఛతో "సత్యం. నా యింట్లో దీపం వెలగనివ్వు. నా భార్యను నాకివ్వు" అంటూ కంటితో నీరు కారుస్తున్నాడు. ఆ వివేకి. అంతవరకూ స్తంభించి పోయి ఏమి చేయాలో అనే సందిగ్ధంలో ఉన్న సత్యాన్ని ఆ 'రామూ' చివరి మాటలు చిత్ర వధ చేసి నట్లనిపించింది.

"రామూ....నే నేం చెయ్యను. నీ భార్యను నీ కివ్వటానికి నాకేమి అధికారం ఉంది. నీ ఇష్ట ప్రకారం తీసుకు వెళ్లు" అన్నాడు సత్యం. అప్పటికి రామూ ముఖంలో వెలుగు కలిగింది తాను జీవితంలో ఎరగని నవ్వు అతని ముఖంలో మందహాసం చేస్తూంది. సంతోషం ఉరకలు వేస్తూంది. దిగులు ద్విగిణీ కృత మయింది గాని తాను జయించ వలసిన అగాధ హృదయిని రామి దగ్గరకు మెల్లగా ఆశా, నిరాశల జోలికలమధ్య ఊగిసలాడుతూ వెళ్లేడు కాని మారి పోయిన ముఖంలో మళ్లా కళ్లు చమ్మగిల్లాయి అశ్రుగారలు జలపాతంగా జారుతున్నాయి. రామి దగ్గరగా వెళ్లాడు. విడని గొంతుకను పెగలించుకొని "రామీ. నేను నీకు ఏమి లోటు చేసాను, నీ ఇష్టానికి నే నేం అడ్డు చెయ్యను. రాయే....నా ఇంట్లో దీపం ఉంటే అదే పదివేలు....ఊ రావే నువ్వే" బొంగురు వోయిన గొంతుకతో అపి, అపి ఆ పైమాటలు పలికాడు రామూ. ఆ మాటలే రామిని అప్పటికి "ఊ....పద." అని పించాయి.

అప్రయోజకుడు రామూ భార్య రామి కామ పిశాచి అని ఊరంతా వినికిడి. పల్లె మేస్త్రీ బూటకాల సత్యం ఆడేదంతా నాటకం అన్నారు అందరూ. అవతల, ఇవతల వీధి అమ్మలక్క లందరూ సుబ్బిని "చేతులు కాల్చుకుని ఆకులు పట్టుకుంటే ఏమి లాభం" అన్నారు. అయినా సమాజం ఇంకా వారికి విధించవలసిన శిక్ష ఏం మిగిలిందో?

రామూ మాత్రం తన గృహంలో తనకు ప్రియమైన దీపాన్ని పోగొట్టు కుంటానికి ఇష్ట పడలేదు. ఎందుకో? ఇంకా తన ప్రియ దీపపు కాంతిలో తాను చక్కపెట్టు కోవలసిన కార్యా లెన్నున్నాయో? ★

# గ్రూప్ ఫొటో

రచన:

కె. నరశింగరావు

క్లాసంతా నిశ్శబ్దంగా ఉంది. పాఠం మధ్యలో ఆపేసి మా తెలుగు మాస్టారు చిన్న ఉపన్యాసం ప్రారంభించారు. "పరీక్షలు కొద్ది రోజులే వున్నాయి. ఆ తర్వాత మనలో చాలామంది విడి పోతాం. అందువల్ల మనందరం ఒక ఫోటో తీయించుకుంటే శాశ్వతంగా కలిసి ఉన్నట్టుంటుంది" అని విని చాలా చేతులు 'మా వోటుమీకే' అన్నట్టు పైకి లేచాయి. ఫోటో వల్ల లాభాలు వివరిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు. "మీరు పెద్దవారయాక ఈ ఫొటోలను చూసి ఎంత మురిసి పోతారో తెలుసా! అప్పుడు మీరు మనం తీయించుకున్న ఫోటోలకేసి చూస్తూ, "వీడు గోవిందు పెద్ద డాక్టరయ్యాడు. ఈమె సరోజా. మొన్ననే ఈమె రెండో కూతురు బార సాలకు వెళ్లాను. వీడు సోము. సైన్యంలో చేరాడు.........ఇంతలో వెనక బెంచిలోంచి సన్నగా వినిపించింది. వీడు మన తెలుగు మాస్టారు. తెగ విడిపించేవాడు. ఇప్పుడు చచ్చి స్వర్గాన ఉన్నాడు."

★